# లోన్ వుల్ఫ్



MVS PUBLICATIONS

మధుబాబు

# లోన్ వుల్ఫ్

*(షాడో స్పై థ్రిల్లర్)*

రచన:

మధుబాబు

© Author
© Madhu Baabu
This digital book is published by -

కినిగె డిజిటల్ టెక్నాలజీస్ ప్రయివేట్ లిమిటెడ్.

సర్వ హక్కులూ రక్షించబడ్డాయి.

All rights reserved.

No part of this publication may be reproduced, stored in a retrieval system or transmitted in any form or by any means electronic, mechanical, photocopying, recording or otherwise, without the prior written permission of the author. Violators risk criminal prosecution, imprisonment and or severe penalties.

సి.ఐ.బి. హెడ్ క్వార్టర్స్ ముందు టాక్సీదిగి ఒకేసారి తమ రిస్ట్ వాచీల వంక చూసుకున్నారు షాడో, ముఖేష్, శ్రీకర్.

పదకొండు గంటల పదిహేను నిముషాల్ని చూపిస్తున్నాయవి.

"ఎలా గురూ? పది గంటలకే రమ్మని బాస్ ఆర్డర్! ఇప్పుడు పదకొండు గంటలు దాటింది!!!" సి.ఐ.బి. బిల్డింగ్ వంక చూస్తూ నీరసంగా అన్నాడు శ్రీకర్.

"లోపలిదాకాపోయి చూద్దాం..." అంటూ ముందుకు దారి తీశాడు ముఖేష్.

రిసెప్షన్ డెస్క్ దగ్గిరవున్న బెట్టీ వారిని చూడగానే సీరియస్ గా పెట్టింది ముఖం. "పదింటికల్లా రమ్మంటే యిప్పుడా వచ్చేది? ఇప్పటికీ కనీసం పదిసార్లయినా అడిగి వుంటారు బాస్....లోపలికి పొండి...ఇవాళ మీకు రాసిపెట్టి వుంది." అంటూ ఇంటర్ కామ్ మీద చెయ్యి వేసింది వారి రాకను ఎనౌన్స్ చేసేటందుకు.

చటుక్కునపోయి ఆమె చేతిని పట్టుకున్నాడు శ్రీకర్.

“తల్లీ! బంగారుబొమ్మ...వజ్రాలబుట్ట...ఈసారికి వదిలెయ్. నీ పుట్టినరోజుకు నైలెక్స్ మినీ శారీ ప్రజెంట్ చేస్తాను....” గడ్డం పట్టుకొని బ్రతిమాలాడాడు ముఖేష్.

“వదిలేయటమేమిటి? వదిలేస్తే ఎక్కడికి పోతారు?” ఆశ్చర్యంగా అడిగింది బెట్టీ.

“సినిమాకు పోతాం. పదింటికి రమ్మన్నారుగాని కరెక్టు డేట్ చెప్పలేదుగా? రేపు పదింటికి ఠంచన్ గా వస్తాం.” చటుక్కున సమాధానం యిచ్చాడు శ్రీకర్.

“ఓహో! మీకు టైంతోపాటు డేట్ కూడా చెప్పాలన్న మాట!! మీరు పాడయిపోయింది కాక మిగిలిన స్టాఫ్ ని కూడా పాడుచేయటం ప్రారంభించారన్నమాట!!”

రిసెప్షన్ హాల్ చివరి నుంచి వినవచ్చింది కులకర్ణిగారి కంఠం.

బిత్తరపోయి బెట్టీ చేతిని వదిలేసాడు శ్రీకర్.

షాడోని చాటుచేసుకొని బెట్టీ టేబుల్ మీదవున్న ఫైల్స్ ని సర్దటం ప్రారంభించాడు ముఖేష్.

“గుడ్ మార్నింగ్ బాస్!” నవ్వుతూ విష్ చేశాడు షాడో.

“కమాన్ రాజు! ఈ మంకీల నోళ్ళు యీ మధ్య కొంచెం పెద్దవి అవుతున్నాయి. పంక్చుయాలిటీ అనే పదానికి అర్థం మరిచి పోతున్నారు...”అంటూ తన గదివైపు దారితీశాడు కులకర్ణి.

ఆయన ప్రక్కనే అడుగులు వేస్తున్న షాడోని అనుసరించారు ముఖేష్ శ్రీకర్ లు.

***

సి.ఐ.బి. హెడ్ క్వార్టర్స్ రెండవ అంతస్థులో వుంది కులకర్ణిగారి ఎయిర్ కండిషన్డ్ గది. ఎప్పుడూ నీట్ గా వుండే ఆ గది- మున్సిపల్ డంపింగ్ గ్రౌండ్ మాదిరి తయారైవుంది ఆరోజు.

“ఏమిటి సార్ యిది?” ఆశ్చర్యంగా అడిగాడు ముఖేష్ చెల్లా చెదురుగా పడివున్న కాగితాలను, గుట్టలు గుట్టలుగా పేర్చివున్న వాల్ పోస్టర్లను చూసి.

“చెప్పిన టైంకి కరెక్ట్ గా వస్తే - ఇది ఏమిటో అర్థం అవుతుంది. నీ యిష్టం వచ్చినప్పుడు వచ్చి- యిష్టం లేనప్పుడు పోవటానికి యిది

క్లబ్ అనుకున్నారా?" కోటు జేబులో వున్న సిగార్ ని వెలిగించుకుంటూ కోపంగా అన్నాడు కులకర్ణి.

"తిట్టేది ఒకేసారి తిట్టకూడదా!! మున్సిపాలిటీ వాటర్ టాప్ లా యిలా ఆగి ఆగి విరుచుకుపడటం-" ముఖేష్ వెనుక నిలబడిన శ్రీకర్ మెల్లిగా కామెంట్ చేశాడు.

"ఏమిటీ?" చివ్వున అతనివైపు తిరుగుతూ అన్నారు కులకర్ణి.

"ఏమీలేదు సార్...జరిగిన తప్పుకు పశ్చాత్తాపపడుతున్నాట్ట. అంతే..." శ్రీకర్ తొడ గిల్లుతూ గబగబా సర్దేశాడు ముఖేష్.

"ఆల్ రైట్..కుర్చీలు ఎక్కడ వున్నాయో వెతుక్కొని కూర్చోండి..ఒక ముఖ్యమైన విషయం చెప్పాలి..." అంటూ టేబుల్ మీద వున్న కాగితాల్ని క్రిందికితోసి వాటి క్రింద మరుగుపడిన ఇంటర్ కామ్ స్విచ్ ని నొక్కారు కులకర్ణి.

"యస్ బాస్..." మృదువుగా వినవచ్చింది సులోచన కంఠం.

"సులోచనా...కెప్టెన్ వాసును రమ్మని చెప్పు..." ఆర్డర్ పాస్ చేశారాయన.

“రాజు! పబ్లిసిటీ బిజినెస్ స్టార్ట్ చేశామా మనం?” వాల్ పోస్టర్ నొకదాన్ని చూస్తూ అడిగాడు ముఖేష్.

నవ్వుతూ పాంట్ జేబులోవున్న పనామా పాకెట్ ని బయటికితీశాడు షాడో .అదే సమయంలో ఆ గదిలోకి వచ్చి కులకర్ణిగారికి శాల్యూట్ చేశాడు. సి.ఐ.బి. సెక్యూరిటీ కాప్టెన్ వాసు.

“సిడౌన్ వాసూ...” అంటూ వారందరి వంకా సీరియస్ గా చూశారు కులకర్ణి.

“ఏరోజు పేపర్ ఆరోజు చదవమని- మనచుట్టూ జరుగుతున్న సంఘటనలను జాగ్రత్తగా ఫాలో అవుతూ వుండమని మీకు అనేకసార్లు చెప్పాను. చెప్పినప్పుడు తలలు వూపటం తప్ప మీరు చేస్తున్నదేదీ లేదని నాకు బాగా తెలుసు. చూస్తున్నాను- ఎప్పుడో ఒకసారి మీ అందర్నీ రిఫ్రెషింగ్ కోర్స్ కి పంపించకపోతే లాభంలేని పరిస్థితిని మీరే కల్పిస్తున్నారు.”

సమాధానం యివ్వలేదు వారెవరూ. నోరు తెరిచి ఏదైనా అంటే కథ మళ్లీ ముందుకు పోతుందన్న భయంతో మౌనంగా వుండిపోయారు.

సిగార్ పొగను గుప్పుగుప్పున వదులుతూ సూటిగా అసలు విషయంలోకి దిగారు కులకర్ణి.

“పరస్పర కలహాలతో, సిద్ధాంత విభేదాలతో అనుక్షణం యుద్ధాలకు సిద్ధపడుతున్న ప్రపంచ రాజ్యాలనన్నింటినీ ఒకటిచేసి, సర్వమానవ సౌభ్రాతృత్వానికి నాందీ గీతం పాడాలని నిర్ణయించుకుంది భారతదేశం. ఆ నిర్ణయ ఫలితంగానే రూపొందించబడింది ప్రపంచ రాజ్యాల మహాసభ.”

“ప్రపంచ చరిత్ర కనీవినీ ఎరుగని ఒక మహాసమావేశం ప్రారంభం కానున్నది భారత రాజధానిలో కలలో కూడా ఒక ప్రదేశంలో కనిపించని ప్రపంచ రాజ్యాల నాయకులు అందరూ పాల్గొంటారు ఈ సమావేశంలో.”

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=266**